



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం

17 ఏప్రిల్ 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## పునర్విభజనతో నష్టం ఉండదు: ప్రధాని మోదీ



భారత ప్రజాస్వామ్యంలో ఇది చారిత్రాత్మక క్షణం... మహిళలకు 33% ప్రాతినిధ్యం ఇవ్వడం దేశ భవిష్యత్తుకు కీలకం. దేశ జనాభాలో సగం మహిళలే... నిర్ణయాల్లో వారికి సమాన భాగస్వామ్యం ఉండాలి. ఈ బిల్లుకు క్రెడిట్ ఎవరికైనా ఇవ్వండి... కానీ దేశ ప్రయోజనాల కోసం అందరూ కలిసివచ్చాలి. ప్రక్రియలో ఎలాంటి అన్యాయం జరగదు... అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం చేస్తాం. ప్రజల నిజమైన ప్రాతినిధ్యాన్ని ప్రతిబింబిస్తుంది. భవిష్యత్ ఎన్నికల్లో మహిళల పాత్ర పెరగాలి... దేశ అభివృద్ధికి కొత్త దిశ వస్తుంది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సంస్కరణను ఇక ఆలస్యం చేయడం సరైంది కాదు. పార్టీ రాజకీయాలకు అతీతంగా, దేశ భవిష్యత్తు కోసం ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలి.

- ప్రధాని మోదీ

**2024లో సమయం లేక అమలు కాలేదు**

**2029లో కూడా ఆలస్యం అయితే తీవ్ర పరిణామాలు**


**మహిళా రిజర్వేషన్ల ఘనత ప్రతిపక్షాలకే ఇస్తాం: ప్రధాని**

**హోర్డింగ్‌లపై విపక్ష నేతల ఫొటోలు పెట్టేందుకు సిద్ధం**

**మహిళా హక్కులపై రాజకీయం చేయొద్దని విజ్ఞప్తి**

న్యూఢిల్లీ: మహిళా రిజర్వేషన్ల బిల్లుపై దేశవ్యాప్తంగా జరుగుతున్న చర్చల మధ్య ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో సంచలనం రేపాయి. మహిళా రిజర్వేషన్ల అమలు విషయంలో అధికార పక్షం ఎలాంటి క్రెడిట్ ఆశించడం లేదని, ఆ ఘనతను ప్రతిపక్షాలే తీసుకోవచ్చని ప్రకటిస్తూ విపక్షాలకు ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. అవసరమైతే బిల్లు ఆమోదం పొందిన తర్వాత ప్రభుత్వ ఖర్చుతో ప్రతిపక్షాలకు ప్రచారం చేస్తామని, హోర్డింగ్‌లపై వారి ఫొటోలు పెట్టేందుకు కూడా సిద్ధమని వ్యాఖ్యానించడం గమనార్హం. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లులపై జరిగిన చర్చలో జోక్యం చేసుకున్న ప్రధాని దాదాపు 40 నిమిషాలపాటు మాట్లాడారు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడం అనేది హక్కు అని, దాన్ని ఎవరో ప్రసాదంగా ఇస్తున్నట్టు చూడకూడదని స్పష్టం చేశారు. ఉద్దేశం స్పష్టంగా ఉన్నప్పుడు పదాలపై వాదనలు అవసరం లేదన్నారు. హామీ, గ్యారంటీ, వాగ్దానం ఏ పదం వాడినా తేడా లేదని, లక్ష్యం మాత్రం మహిళలకు సముచిత స్థానం కల్పించడమేనని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనపై నెలకొన్న సందేహాలపై కూడా ప్రధాని స్పష్టత ఇచ్చారు. ఈ ప్రక్రియలో ఏ ఒక్క రాష్ట్రానికీ అన్యాయం జరగదని, లోక్‌సభ స్థానాల నిష్పత్తిలో ఎలాంటి మార్పు ఉండదని తెలిపారు. పెద్ద రాష్ట్రం, చిన్న రాష్ట్రం అనే తేడా లేకుండా సమాన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. దక్షిణ, ఉత్తర రాష్ట్రాల మధ్య వివక్ష ఉండదని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలుపై ఆలస్యం జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ, 2024 ఎన్నికల సమయం తక్కువగా ఉండడం వల్ల అమలు చేయలేకపోయామని వివరించారు. అయితే ఇప్పుడు తగినంత సమయం ఉన్నందున ఇక ఆలస్యం చేయకూడదని అన్నారు. 2029లో కూడా మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలని హెచ్చరించారు. ఇది కేవలం రాజకీయ అంశం కాదని, దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నిర్ణయమని తెలిపారు. ప్రతిపక్షాల వైఖరిపై విమర్శలు గుప్పిస్తూ,

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణకు 26... ఏపీకి 38 లోక్‌సభ సీట్లు

**దక్షిణాది మొత్తం స్థానాలు 195కి పెరుగుతాయి: అమిత్ షా**

**ప్రాతినిధ్యం తగ్గదని గణాంకాలతో వివరణ.. అపోహలు వద్దన్న కేంద్ర హోంమంత్రి**

**2029 తర్వాతే అమలు స్పష్టత.. జనగణనతో పాటు కులగణన కూడా నిర్వహణ**

న్యూఢిల్లీ: దేశ రాజకీయాల్లో కీలకంగా మారిన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. పునర్విభజన అనంతరం తెలంగాణలో లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు, ఆంధ్రప్రదేశ్‌లో 25 నుంచి 38కి పెరుగుతాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో వెల్లడించారు. ఈ ప్రక్రియ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న విమర్శలను ఆయన ఖండించారు. గణాంకాలతో సహా వివరాలు వెల్లడిస్తూ, ప్రాతినిధ్యం తగ్గదని, పైగా కొంతమేర పెరుగుతుందని స్పష్టం చేశారు. లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, ప్రస్తుతం ఐదు దక్షిణాది రాష్ట్రాల్లో కలిపి 129 స్థానాలు ఉన్నాయని, పునర్విభజన తర్వాత అవి 195కి పెరుగుతాయని తెలిపారు. అంటే సుమారు 50 శాతం వృద్ధి చోటుచేసుకుంటుందని వివరించారు. ఈ పెరుగుదలతో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 23.76 శాతం నుంచి 23.97 శాతానికి పెరుగుతుందని పేర్కొన్నారు. కాబట్టి దక్షిణాదికి నష్టం జరుగుతుందనే వాదనలకు ఆధారం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రాల వారీగా వివరాలు వెల్లడిస్తూ, తెలంగాణలో సీట్లు 17 నుంచి 26కి పెరగడంతో పాటు ప్రాతినిధ్యం 3.13 శాతం నుంచి 3.18 శాతానికి పెరుగుతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 25 నుంచి 38కి పెరిగి ప్రాతినిధ్యం 4.60 నుంచి

(మిగతా 2వ పేజీలో)



**తెలంగాణ సమాజానికి తేజస్వీ సూర్య**

### క్షమాపణలు చెప్పాలి: కేటీఆర్

**తెలంగాణ ఏర్పాటును దేశ విభజనతో పోల్చడంపై ఆగ్రహం**

**తెలంగాణ ఎంపీలు మౌనంగా ఉండటమేమిటని ప్రశ్న**

**ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని మండిపాటు**

**తెలంగాణ వ్యతిరేకత బీజేపీకి నరనరాన నిండి ఉంది**

**బీజేపీ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్**

హైదరాబాద్: పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణలో బీసీలదే అగ్రస్థానం

**నివేదిక విడుదల చేసిన ప్రభుత్వం**

**తెలంగాణ కుల సర్వే అధికారిక గణంకాలను విడుదల చేసిన ప్రభుత్వం**

**రాష్ట్రంలో 56.36 శాతంతో బీసీలదే అగ్రస్థానం అని వెల్లడి**

**జనాభా పరంగా మాదిగ, షేక్ ముస్లిం, ముదిరాజ్ తొలి 3 స్థానాల్లో**

**ఓసీల్లో రెడ్డి, ఎస్టీల్లో లంబాడీలు అత్యధికం**

**దాదాపు 4 శాతం మంది ప్రజలు తమకు కులం లేదని వెల్లడించిన వైనం**



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేకు సంబంధించిన అధికారిక గణంకాలను విడుదల చేసింది. ఈ సర్వే ప్రకారం రాష్ట్ర జనాభాలో వెనుకబడిన తరగతులు (బీసీలు) 56.36 శాతంతో అతిపెద్ద సామాజిక వర్గంగా

(మిగతా 2వ పేజీలో)



### రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్‌రెడ్డి ప్రమాణస్వీకారం

**తనపై నమ్మకంతో**

**కాంగ్రెస్ అవకాశం ఇచ్చింది: నరేందర్ రెడ్డి**

**తెలంగాణ హక్కులపై సభలో పోరాటం చేస్తానని వెల్లడి**

**ప్రమాణ స్వీకారం చేసిన కొత్తగా ఎన్నికైన సభ్యులు**

న్యూఢిల్లీ: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేం నరేందర్ రెడ్డి ఈరోజు రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల పలువురు నేతలు రాజ్యసభకు ఎన్నికైన విషయం తెలిసిందే. కొత్తగా ఎన్నికైన సభ్యులు ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం, వేం నరేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తన మీద నమ్మకంతో రాజ్యసభ ఎంపీగా అవకాశం ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలు, సమస్యలు, రాష్ట్ర హక్కులు, రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి పార్లమెంటులో పోరాటం చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల వికాసం, అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, తెలంగాణ నుంచి ఎన్నికైన మరో కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వీ తదితరులు కూడా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు.



### కేరళలో లోక్ సభ స్థానాలను తగ్గించమని రేవంత్‌రెడ్డి కోరాలి: రాంచందర్ రావు

**కేరళలో 20 లోక్ సభ స్థానాలు ఉంటే తెలంగాణలో 17 ఉన్నాయన్న రాంచందర్ రావు**

**ముందు కేరళలో సీట్లు తగ్గించాలని అడగాలని సవాల్**

**కాంగ్రెస్ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రాలకు తక్కువ సీట్లు ఇచ్చిందని ఆరోపణ**



### తెలంగాణ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు రోడ్లపైకి వస్తారు: కవిత

**డీలిమిటేషన్‌లో తెలంగాణకు అన్యాయం జరగకుండా చూడాలన్న కవిత**

**రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ**

**దక్షిణాది రాష్ట్రాలను డీలిమిటేషన్ పేరుతో శిక్షించడం సరికాదని వ్యాఖ్య**

## దేవరకొండ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏడీఈ
### 10 లక్షల బిల్లు పాస్ చేసేందుకు 30 వేల డిమాండ్



దేవరకొండ ఏప్రిల్ 16 వార్త మిర్రర్:

విద్యుత్ లైన్ల మరమ్మతులకు సంబంధించిన బిల్లును మంజూరు చేసేందుకు లంచం ఆశించిన నల్గొండ జిల్లా దేవరకొండ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ)సిరికొండ సైదులు ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు.కంబాలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో అక్టోబర్ 2025లో వీచిన గాలివానకు దెబ్బతిన్న 33/11 కేవీ విద్యుత్ లైన్లను ఓ వ్యక్తి పునరుద్ధరించాడు.ఇందుకు సంబంధించిన రూ.10 లక్షల బిల్లును ప్రాసెస్ చేసి పై అధికారులకు పంపేందుకు సదరు ఏడీఈ రూ.30 వేలు డిమాండ్ చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు,ఏప్రిల్ 16న తన కార్యాలయంలో లంచం డబ్బులు తీసుకుంటుండగా సైదులును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని,అతని వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు.విధి నిర్వహణలో అవినీతికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## బయటకు వెళ్లిపొండి

రసాభాసగా మారి అర్ధంతరంగా ముగిసింది. తర్వాత అటు ఈసీ, ఇటు టీఎంసీ నేతలు పరస్పర ఆరోపణలు గుప్పించుకున్నారు. సమావేశంలో వాగ్వాదం జరగడానికి మీరే కారణమని రెండు వర్గాలూ వాదించుకున్నాయి. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం ఈ వాగ్వాదానికి వేదికగా మారింది. బీజేపీ ముఖ్యులతో ఎన్నికల అధికారులకు సత్సంబంధాలు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)లో లోపాలను ఎత్తిచూపుతూ తృణమూల్ చీఫ్, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాసిన పలు లేఖలను టీఎంసీ ప్రతినిధి బృందం ఈసీకి అందజేసింది. భేటీ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు డెరెక్ ఒబ్రియాన్, సాగరికా ఘోష్, ఎంపీలు సాకేత్ గోఖలే, మేనకా గురుస్వామిల ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ సారథ్యంలోని ఎన్నికల సంఘానికి ఈ లేఖలను ఇచ్చారు. ఈ సందర్భంగా బెంగాల్‌లోని నందిగ్రామ్‌లో స్థానిక బీజేపీ నేతతో చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌కు ఉన్న అనుబంధం సహా ఆరు ఘటనల సాక్ష్యాధారాలతో టీఎంసీ నేతలు అందించారు. ఎస్ఐఆర్ పేరిట లక్షలాది నిజమైన ఓటర్ల పేర్లను జాబితాను నుంచి తొలగించారని టీఎంసీ నేతలు వాదించారు. మమత రాసిన 9 లేఖలను సీఈసీకి ఇచ్చారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎన్నికల అధికారులను రాష్ట్రం నుంచి బదిలీచేయాలని డిమాండ్‌చేశారు. భేటీ అర్ధంతరంగా ముగిశాక మీడియాతో ఓబ్రియాన్ మాట్లాడారు. “ఆరోపణలున్న అధికారుల సమక్షంలో పారదర్శకంగా ఎన్నికలు ఎలా జరుపుతారు? అని ప్రశ్నించాం. అందుకు సీఈసీ సమాధానం చెప్పాల్సిందిపోయి మీరంతా బయటకు వెళ్లండి అని గెంటేశారు. గతంలో 89 సార్లు ఎలక్షన్ కమిషన్‌తో భేటీ అయ్యాం. ప్రతిసారీ సీఈసీనే మాట్లాడారు. ఎవరినీ మాట్లాడనివ్వట్లేరు. అందుకే ఈసారి తిరిగొచ్చేటప్పుడు ఆయనను అభినందించా. పదవి నుంచి తొలగించాలని ఏకంగా పార్లమెంట్‌లో మీకు వ్యతిరేకంగా నోటీసులు జారీఅయ్యాయి అని చెప్పి బయటికొచ్చేశా”అని ఓబ్రియాన్ వెల్లడించారు.

## అస్సాం, కేరళలో నేడే పోలింగ్

ఏర్పాటు చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీ సంఖ్యలో కేంద్ర బలగాలను మోహరించారు. కేరళ, పుదుచ్చేరిల్లో ఉదయం ఏడింటి నుంచి సాయంత్రం ఆరు గంటల దాకా పోలింగ్ జరగనుంది. అస్సాంలో మాత్రం పోలింగ్ ప్రక్రియ సాయంత్రం ఐదింటికే ముగుస్తుంది. మూడు చోట్లా తమిళనాడు, పశ్చిమబెంగాల్‌తో పాటు మే 4న ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలు వెల్లడించనున్నారు. కేరళలో సీపీఎం సారథ్యంలోని పాలక ఎల్డీఎఫ్ కూటమి హ్యాట్రిక్‌పై కన్నేసింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ అధికారాన్ని నిలబెట్టుకోవడం తెలిసిందే. రాష్ట్రంలో ఒక పార్టీ, లేదా కూటమి వరుసగా రెండోసారి నెగ్గడం అదే తొలిసారి. ఎల్డీఎఫ్ ఆశలకు గండికొట్టి ఈ సారి ఎలాగైనా విజయం సా ధించాలని కాంగ్రెస్ సారథ్యంలోని విపక్ష యూడీఎఫ్ కూటమి సర్వశక్తులూ ఒడ్డుతోంది. దశాబ్దాలుగా కొరకరాని కొయ్యగా మారిన కేరళలో ఈసారి ఎలాగైనా గట్టిగా ఉనికి చాటుకోవాలని బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమి కృతనిశ్చయంతో ఉంది. ఈ నేపథ్యంలో పలు అసెంబ్లీ స్థానాల్లో ముక్కోణపు పోరు నెలకొంది. మూడు కూటములూ నెల రోజులకు పైగా హోరాహోరీ ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నించాయి. గురువారం జరిగే పోలింగ్‌లో 2.71 కోట్ల మంది ఓటర్లు వాటి భాగ్యరేఖలను తేల్చనున్నారు. ఎన్డీఏ కూటమికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్టార్ ప్రచారకులుగా నిలిచారు. యూడీఎఫ్ తరఫున కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రా ముమ్మరంగా ప్రచారం చేశారు. ఎల్డీఎఫ్ కూటమికి మాత్రం ముఖ్యమంత్రి పినరయి విజయన్ అంతా తానై ప్రచార ప్రక్రియను ముందుండి నడిపించారు. సుపరిపాలన, అభివృద్ధి ఈసారి కూడా తమను ఒడ్డుకు చేరుస్తాయని ఎల్డీఎఫ్ ఆశలు పెట్టుకుంది. అయితే ఇటీవలి స్థానిక ఎన్నికల్లో ఎదురుదెబ్బలు ఆ కూటమిని భయపెడు తున్నాయి. దీనికి ప్రభుత్వ వ్యతిరేకత తోడై తమ విజయం ఖాయమని యూడీఎఫ్ విశ్వసిస్తోంది.

# ఇటుకబట్టి దళారులకు అధికారులు దాసోహం

- దళారి ఇస్టారాజ్యం అక్రమాలకు ఆజ్యం పోస్తున్న అధికారులు
-అనుమతి లేని ఇటుక బట్టి కి విద్యుత్ సరఫరా
- గ్రామపంచాయతీ అనుమతి లేకుండానే ఇటుక బట్టి
- ఇటుక బట్టి దళారికి అధికారులు దాసోహం అయ్యారా
- ముడుపులు అందాయని ముక్కున వేలు వేసుకున్నారా
- అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టి పై కన్నెత్తి చూడండి!
- అక్రమ ఇటుక బట్టి పై అధికారుల ఉక్కుపాదం ఎక్కడ
- నిద్ర వ్యవస్థలో మైనింగ్ విద్యుత్ కార్మిక రెవెన్యూ అటవీశాఖ పర్యావరణ శాఖ
- ఇటుక బట్టి అక్రమాలపై స్పందించని ఉన్నతాధికారులు:







చందంపేట ఏప్రిల్ 16 వార్త మిర్రర్

చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో ఎటువంటి నిబంధనలు లేకుండా నిబంధనల ప్రకారం పలు శాఖల అనుమతుల మేరకు నిర్వ హించాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధం గా ఇటుక బట్టి నిర్వహిస్తూ ప్రభుత్వ గ్రామపంచాయతీ కార్యదర్శి బెదిరిం చడం జరిగింది. ప్రభుత్వ నిబం ధనల ప్రకారం ఇటు కాబట్టి నిర్వహిం చాలంటే ముందుగా గ్రామపంచాయతీ భూగర్భ గనుల శాఖ కాలుష్య నియంత్రణ కార్మిక శాఖ, రెవెన్యూ విద్యు త్ అటవీశాఖ అధికారుల వద్ద నుండి అనుమతులు పొందాలి. ప్రజల నివాస ప్రాంతానికి ఒక కిలోమీటర్ దూరంలో ఇటుక బట్టీలు ఏర్పాటు చేయాలి. ఇవేమీ పాటించకుండా రాజకీయ నాయకులు అండదండలతో పంచాయతీ సెక్రెటరీ ప్రభుత్వ పరంగా ఇచ్చిన నోటీసులను లెక్కచేయకుండా ఇష్టానుసారంగా ఇటుక పట్టిన నిర్వహిస్తున్న అధికారులు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్య మైన విషయం.



### అనుమతులేని ఇటుక బట్టి విద్యుత్ సరఫరా



ఇది ఇలా ఉండగా గత ఆరు నెలల క్రితం విద్యుత్ శాఖ నుండి ఎటువంటి నిబంధనలు పాటించకుండా గ్రామ పంచాయితీ నుండి అనుమతి పత్రం లేకుండానే విద్యుత్ శాఖ వారు ఆ ఇటుక బట్టి నిర్వహించే నిర్వాహకులకు మీటర్ ను ఇవ్వడం గమనార్హం. ఇదే విషయమై విద్యుత్ ఏఈని వివరణ కోరగా తనకు ఈ విషయం తెలియదని తాను ఇన్చార్జ్ ఉన్నానని ఈ విషయంపై పూర్తి కోణంలో దర్యాప్తు చేపడుతామని చెప్పడం హాస్యాస్పదం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ అనుమతులు పొందిన వారికి విద్యుత్ మీటర్లు అందించాల్సిన అధికారులు ఇటుక బట్టి దళారు లు ఇచ్చే తాయిలాలకు దాసోహం అయ్యారా లేక ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిరా అనేది ప్రశ్నార్థకం....

### రెవెన్యూ అధికారుల అసమర్ధత పనితీరు

పోలేపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటు కాబట్టి విషయమై పలుమార్లు రెవెన్యూ అధికారులకు చరవాణి ద్వారా సంప్రదించిన వారు సకాలంలో స్పందించక పోవడంతోపాటు స్పందించిన తదుపరి విషయం తెలపగా తమకు ఈ యొక్క పని ఏం లేదని మండలంలో చాలా రకాల పనులు ఉన్నాయని ప్రత్యేకంగా ఇటుక బట్టీలపై దృష్టి సారించలేమని సంబంధిత రెవెన్యూ అధికారి తెలపడం హాస్యాస్పదం. ఇదే విషయమై రెవెన్యూ అధికారి అయిన రెవిన్యూ ఇన్స్పెక్టర్కు గత మూడు రోజులుగా చరవాణి ద్వారా సంప్రదించిన వారు స్పందించకపోవడం అదేవిధంగా ఎటువంటి సమాచారం అందించకపోవడం పట్ల విధుల పట్ల వాళ్లకున్న నిబద్ధత...

### నిద్ర వ్యవస్థలో కార్మిక శాఖ అధికారులు

అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టి విషయమై కార్మిక శాఖ అధికారి లకు విషయం తెలుపగా ఇటుక బట్టి నిర్వహించే నిర్వాహకులు తమ వద్ద ఎటువంటి అనుమతులు తీసుకోలేదని ఆ ఇటుక బట్టిలో పనిచేసే దినసరి కూలీలకు భద్రత పరమైన సూచనలు సలహాలతో పాటు వారికి హక్కుగా భావించే కార్మిక శాఖ కార్డును కూడా ను తీసుకోలేదని అధికారి తెలిపారు. ఈ విషయమై దిక్కబట్టి నిర్వాహకులపై సమగ్ర విచారణ జరుగుతాయని ఇలాంటి వారిపై ఉపేక్షించేది లేదని తెలిపిన అధికారి వివరణ కోరి రెండు రోజులు గడుస్తున్న ఆక్రమ ఇటుక బట్టి నిర్వాహకు లపై ఎటువంటి ప్రభుత్వపరమైన చర్యలు తీసుకోలేదు. ఇలాంటి అసమర్థత ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం కోసం ప్రజల శ్రేయస్సు కోసం పని చేయాల్సిన ప్రభుత్వ అధికారులే దళారులకు అక్రమార్కులకు దాసోహం అవుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఖర్చుగా కాదు భాగస్వామ్యంగా చూడండి

(మొదటి పేజీ తరువాయి)

సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ



సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, చీఫాూాణూవీ ఫౌండేషన్ నుంచి పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## 77 లక్షల మందికి ప్రయోజనం

రిజిస్ట్రేషన్ల సరళీకరణ వరకు సీఎం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రెవెన్యూ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా భూములు రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. 2027 మార్చి నాటికి రీసర్వే 2.0 పూర్తి చేసి, 1.12 కోట్ల మంది పట్టా దారులకు కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. దీని వల్ల భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను సెక్షన్ 22-ఎజాబితా నుంచి తొలగించాలని నిర్ణయించారు. ఇతర సర్వీస్ ఇనాంలలో ఉన్న మరో లక్ష ఎకరాల భూములకు కూడా విముక్తి కల్పించనున్నారు. ఈ ప్రక్రియను చట్టబద్ధం చేసేందుకు ప్రత్యేకంగా ఒక కొత్త చట్టాన్ని తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 2016 కంటే ముందు ప్రభుత్వ హౌసింగ్ స్కీం కింద పట్టాలు పొందిన పేదలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇకపై ప్రతి ఇంటికి రిజిస్ట్రేషన్ చేయించుకునే సౌకర్యం కల్పించనున్నారు. దీని ద్వారా సదరు ఆస్తులకు అమ్ముకోవడానికి, వారసులకు గిఫ్ట్ డీడ్ రూపంలో ఇవ్వడానికి లబ్దిదారులకు పూర్తి హక్కులు లభిస్తాయి. ఫ్రీ హోల్డ్ కింద అర్హత కలిగిన 9.25లక్షల ఎకరాల భూములపై ఆయా యజమానులకు త్వరలోనే పూర్తి స్థాయి యాజమాన్య హక్కులు కల్పించనున్నట్లు సీఎం ప్రకటించారు.

## హరీశ్‌రావు, కేటీఆర్.. తాటాకు చప్పుళ్లకు బెదరం

హైదరాబాద్: ‘హరీశ్‌రావు, కేటీఆర్…మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. మీ స్వలాభం, స్వార్థం కోసం, పదేళ్ల కాలంలో సంపాదించిన అక్రమాస్తులను కాపాడుకోవడం కోసం కారు కూతలు కూస్తే మా ప్రభుత్వం భయపడదు. అడవి పంది బురదను తెచ్చి సింహానికి పూయాలని చూస్తే ఆ సింహం తిరగబడి బురదలోంచి లేవకుండా అడవి పందిని తొక్కి చూపిస్తుంది. పదేళ్లలో మీరు చేసిన అక్రమాల చిట్టా, భూ దందా వ్యవహారాలు, అన్నీ ఒక్కొక్కటిగా బయటకు తీసే సందర్భం త్వరలోనే వస్తుంది…’ అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. తన తప్పు ఉంటే ముక్కు నేలకు రాస్తానని, ప్రధాన ప్రతిపక్షం దగ్గర ఏమేం ఉన్నాయో అన్నీ చెప్పాలని, వాటన్నింటిపై విచారణ జరిపేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు ఇటీవల తనను ఉద్దేశించి చేస్తున్న ఆరోపణలపై బుధవారం ఆయన స్పందించారు. రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,

# అంబేద్కర్ ను అరెస్టు చేసి పీఎస్ లో బంధించారు : సోమశేఖర్ రెడ్డి

**మహనీయుల విగ్రహాల తొలగింపు అన్యాయం**

**ఏర్పాటు చేసేంతవరకు విశ్రమించేది లేదు**

**సోమన్న అరెస్ట్-ఘట్కేసర్ పిఎస్ కు తరలింపు**





పుట్టినరోజు వేడుకలు ఘట్కేసర్ పిఎస్ లో కాప్రా, వార్త మిర్రర్, ఏప్రిల్ 16 : చర్లపల్లి చౌరస్తాలో ఈనెల 14న ఏర్పాటు చేసిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలను రాత్రికి రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు విగ్రహాన్ని తొలగించడంతో చర్లపల్లి చౌరస్తాలో ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి గురువారం ఉదయం చర్లపల్లి చౌరస్తాలో ధర్నాకు బైఠాయించారు. విగ్రహాలను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఉత్సవాలు జరుపుకున్న విగ్రహాలను తొలగించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దళిత సంఘాలు, వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు పోలీసుల వైఖరిని నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో పోలీసులు సోమశేఖర్ రెడ్డితో సహా 20 మందిని అరెస్టు చేసి ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ రాజ్ బహదూర్ వెంకట్రాంరెడ్డి విగ్రహానికి లేని ఆంక్షలు అంబేద్కర్ విగ్రహానికి ఎందుకని ప్రశ్నించారు. అగ్ర కులానికి చెందిన ముఖ్యమంత్రికి దళితుల ప్రతినిధి అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. మహనీయుల విగ్రహాలను తొలగించడం అన్యాయమని అన్నారు. విగ్రహాలను ఏర్పాటు చేసే వరకు విశ్రమించేది లేదన్నారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు శ్రీకారం చుడతామన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు నేమురి మహేష్ గౌడ్, డప్పు గిరిబాబు, కొమ్ము నర్సింగ్ రావు, కడియాల సురేష్, కేవీఎల్ఎన్ రావు, కొమ్ము సురేష్, కడియాల నాగేష్, కడియాల అనిల్ కుమార్, కొమ్ము రమేష్, బొజ్జ పవన్, ఎడ్ల సోమయ్య, పొన్నాల సురేష్, కొమ్ము శివరాజ్, విజయరాజ్ తదితరులు ఉన్నారు. అరెస్ట్ అయిన వారిని మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జక్రిపోతుల ప్రభుదాస్, చర్లపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పోలీస్ స్టేషన్ లో పరామర్శించారు. సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ని అరెస్ట్ చేసిన విషయం తెలుసుకున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని మద్దతు పలికారు.

# శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి జయంతి పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి హైద్రాబాద్ లో ఈ నెల 23వ తేదీన తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. గురువారం హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సర్వజీవులకు ప్రాణాధారమైన గంగ(నీరు) ను ఒంటికాలు పై కఠోరమైన తపస్సు తో దీవి నుంచి భువికి తీసుకువచ్చిన మహర్షి భగీరథుడు అని అన్నారు. ఆ మహనీయుని జయంతి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. హైద్రాబాద్ రవీంద్రభారతి లో ఈ నెల 23 వ తేదీన నిర్వహించే జయంతి ఉత్సవాలకు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర, అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు దిండి



చెన్నయ్య సగర, అంజయ్య నగర్ సంఘం ఉపాధ్యక్షులు దిండి తిరుపతయ్య సగర, హఫీజ్పేట్ సంఘం గౌరవాధ్యక్షులు సాయిబాబా సగర, సంఘం నాయకులు విద్యాసాగర్, కిషోర్ సగర, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండలంలో ప్రముఖ రాజకీయ పరిణామం చోటుచేసుకుంది.

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి 16. మంత్రి సబితా ఇంద్ర రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి అధికారికంగా చేరారు. కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ ఆకన్పల్లి అధ్యక్షులు బొల్లేపాక సంజీవ గారు, బొల్లేపాక బాలయ్య, జంగయ్య, ఎర్ర వినయ్, కె. రాజు, గణేష్‌తో పాటు మరికొంత మంది కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే ఆకన్పల్లి గ్రామ సర్పంచ్ జ్యోతి కుమార్ నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, పి. యాదయ్య గౌడ్, బి.నరసింహం, కె. సంతోష్, దేవేందర్, ఎర్ర శ్రీకాంత్, ముక్కెర శంకర్, ఎం. జంగయ్య, సీహెచ్ అంజయ్య, కుమ్మరి పరేష్ నాయకత్వంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. అలాగే మహేశ్వరం నియోజకవర్గంలో విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం



దృష్ట్యా మరింత మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం ఆనందకరమని, పార్టీలో చేరిన వారందరికీ సముచిత గౌరవం, అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# దళిత రత్న పురస్కారం అందుకున్న కొరపాక అంజి మాదిగ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 16 : డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత రత్న పురస్కారాల కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ కొరపాక అంజి మాదిగ దళిత రత్న పురస్కారం అందుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ ఉద్యమంలో కట్టుబడి పనిచేయడంతో పాటు, సామాజిక సేవలో ముందుండి సేవలందిస్తున్నందుకు ఈ పురస్కారం లభించినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు కృషి చేయడంతో పాటు, తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న తన సేవలను గుర్తించి ఈ గౌరవం దక్కడం ఆనందంగా ఉందన్నారు. మహనీయుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా అన్ని విధాల సహకరిస్తూ దళిత, బహుజన, పేద వర్గాల కుటుంబాలకు అండగా నిలుస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దళిత రత్న పురస్కారాన్ని అందజేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్.వై. అశోక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవలో మరింతగా కృషి చేస్తానని కొరపాక అంజి మాదిగ వెల్లడించారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: డీసీపీ రక్షిత కృష్ణమూర్తి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 16 : లాలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో మహిళా సాధికారత మరియు సైబర్ అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ జోన్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ రక్షిత కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల భద్రత ఎంతో ముఖ్యమని, ప్రస్తుత కాలంలో సైబర్ నేరాల నుండి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని వివరించారు. సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా మోసాలకు గురి కాకుండా ఉండవచ్చని ఆమె తెలిపారు.



ముఖ్యంగా మొబైల్ ఫోన్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, సందేశాలు, కాల్స్‌పై జాగ్రత్త వహించాలని సూచించారు. మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగి తమ హక్కులను కాపాడుకోవాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదిం



చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సైబర్ భద్రతపై పలు సం దేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఇన్స్ పెక్టర్ అశోక్ కుమార్, లాలగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీ అమలు చేసిన గ్రామ సర్పంచ్

## - పుల్లగుర్ల కృష్ణా రెడ్డి

కల్వకుర్తి ఏప్రిల్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- కుర్మిద్ద గ్రామంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. గ్రామ సర్పంచ్ పుల్లగూల్ల కృష్ణ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు కలిసి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, గ్రామంలో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం పట్ల తమ కట్టుబాటును మరోసారి చాటుకున్నారు. ఇటీవల ఎరుకలి పోచమ్మ మరణించడంతో, వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ కష్టసమయంలో ఆ కుటుంబానికి తోడుగా నిలవాలని గ్రామ సర్పంచ్ నిర్ణయించి, పోచమ్మ కుమారులకు రూ.5,000 నగదు సహాయం అందించారు. ఈ సహాయం కేవలం ఆర్థిక పరమైనదే కాకుండా, బాధిత కుటుంబానికి మానసిక ధైర్యం కూడా ఇచ్చింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేయడం మా బాధ్యత. కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. వార్డు సభ్యులు కూడా ఇదే భావాన్ని వ్యక్తం చేస్తూ, గ్రామంలో ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సహాయం అందించే విధంగా ముందుకు సాగుతామని అన్నారు.



# ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు నిరవధిక సమ్మెకు సిద్ధం కండి

## మా డిమాండ్లు నెరవేరకపోతే ఏప్రిల్ 22న బస్సులు డిపోల నుండి బయటకు రావు

## హైదరాబాద్ టు డిపో జెఎసి కమిటీతో - తెలంగాణ ఆర్టీసీ జేఏసీ నాయకులు ఈదురు వెంకన్న పిలుపు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు ఏప్రిల్ 21 అర్ధరాత్రి నుండి నిరవధిక సమ్మె జరుగుతుందని, 22న బస్సులు డిపోల నుండి బయటికి రావద్దని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆర్టీసీ జేఏసీ నాయకులు ఈదురు వెంకన్న వారు హైదరాబాద్ 2 డిపో జేఏసీ నాయకులతో మాట్లాడుతూ ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయడం, పెండింగ్ పిఆర్సీల అమలు, ఖాళీల భర్తీ , కార్మికుల పని భారం వంటి అనేక విషయాలను జేఏసీ డిమాండ్లను ప్రభుత్వం నుంచి సరైన స్పందన రాకపోతే మన డిమాండ్లను నెరవేరకపోతే ఏప్రిల్ 22 నా బస్సులు డిపోల నుండి బయటకు రానివ్వొద్దని కార్మిక సంఘాల నాయకులకు, కార్మికులకు పిలుపునిచ్చారు



# సీతారామ స్వామి మందిరం వరకు సీసీ రోడ్ మంజూరు చేయాలని వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 16

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి గ్రామం నుండి శ్రీ సీతారామ దేవాలయం వరకు సీసి రోడ్ లేక జాతరకు వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున తాట్లవాయి గ్రామం నుండి దేవాలయం వరకు 500 మీటర్లు సీసీ రోడ్డు మంజూరు చేయించాలని ఎం ఎల్ సి ఎల్ రమనకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం తాట్లావాయి సర్పంచ్ ఆకుల మల్లేశం, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ పాలక వర్గం, ఆల్య నాయకు తండా సర్పంచ్ జ్యోతి, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ నాయకలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 16

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపెల్లి గ్రామంలో రాయికల్ మండల పశు సంవర్ధక శాఖ ప్రాథమిక పశువైద్య కేంద్రం రాయికల్ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 85 గోజాతి, 152 గేదజాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ కోడిపిల్లి రాజవ్వ, ఉప సర్పంచ్ వేల్పుల భూమేష్, పాడి రైతులు గుర్రం రాజేష్, రాగల సత్యం, ఉప్పు లక్ష్మణ్, గుగ్గిళ్ళ రమేష్, గుగ్గిళ్ళ రాకేష్, అమెరిశెట్టి ఐలయ్య, నాళం రాజన్న, వాలే దయానంద్, పశు వైద్య సిబ్బంది మహమ్మద్ అజమ్ ఖాన్, పశు వైద్య గణాంక సహాయకులు శ్రీ గంగా చారి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్, ఖాళీక్, సంతోష్ గంగారం తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా

ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఇల్లు కట్టడం అనేది ఇప్పుడు ఒక మంచి ట్రెండ్ అవుతోంది. సాధారణ ఇటుకలతో పోలిస్తే వీటి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. సిమెంటు వాడకం తక్కువ ఈ ఇటుకలు ఒకదానికొకటి లాక్ అయ్యేలా ఉంటాయి కాబట్టి గోడలు కట్టేటప్పుడు వరుసల మధ్య సిమెంటు మిశ్రమం వాడాల్సిన అవసరం ఉండదు. కేవలం పునాది, పిల్లర్లు పైన బీమ్స్ దగ్గర మాత్రమే సిమెంటు వాడతారు. ప్లాస్టరింగ్ అవసరం లేదు ఈ ఇటుకలు చూడటానికి చాలా ఫినిషింగ్‌తో ఉంటాయి. కాబట్టి గోడలకు ప్లాస్టరింగ్ చేయకుండానే నేరుగా పెయింట్ వేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు బాగా తగ్గుతుంది. దీనికి సంబంధించి మేస్త్రి నాగేష్ లోకల్ 18తో మరికొన్ని వివరాలు షేర్ చేసుకున్నారు. ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి వాసి నాగేష్ మాట్లాడుతూ ఈ ఇటుకలు ప్రస్తుతానికి చాలా గట్టిగానే ఉన్నాయని.. వర్షం, ఎండకు అన్నిటికి తట్టుకునే స్థాయిలో వీటిని తయారు చేస్తున్నట్లుగా



వివరించారు. అయితే ఈ ఇంటర్లాక్ ఇటుకుల వల్ల మామూలుగా నిర్మించుకునే ఇటుకల కంటే ఈ ఇటుకులతో నిర్మాణ సమయం ఆదా మామూలు ఇటుకలతో పోలిస్తే ఈ ఇటుకలతో గోడలు చాలా వేగంగా కట్టవచ్చు. ఖర్చు తగ్గుతుంది. ప్లాస్టరింగ్ సిమెంటు ఖర్చులు తగ్గడం వల్ల మొత్తం నిర్మాణ వ్యయంలో 20% నుండి 30% వరకు ఆదా అయ్యే అవకాశం ఉందంటున్నారు. 10 ఏళ్లలో ఎప్పుడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఇలా? ఉద్యోగుల్లో మళ్లీ కరోనా టైమ్‌లోని టెన్షన్, నిర్మలా సీతారామన్‌కు లేఖ!

బ్రతికున్నప్పుడు అప్పులు.. చనిపోయాక కోటీశ్వరుడు.. మైఖేల్ జాక్సన్ చివరి రోజులు నరకం.. ఇప్పుడు ఆయన ఆస్తిని ఎవరు అనుభవిస్తున్నారో తెలుసా? 'మిర్చీ' సినిమా విలన్ గుర్తున్నాడా?.. ఆయన భార్య తెలుగులో తోపు హీరోయిన్.. పవన్ కళ్యాణ్‌తో డిజాస్టర్ సినిమా చేసింది..! బంగారంపై గోల్డ్ లోన్ తీసుకునే వారికి ఎగిరి గంతేసే భారీ శుభవార్త.. ఏటీఎంకు వెళ్లి 20 నిమిషాల్లోనే అకౌంట్‌లోకి డబ్బులు పొందండి! అంతే కాదు ఈ ఇటుకల తయారీలో వాడే పదార్థాల వల్ల ఇల్లు వేసవిలో చల్లగా ఉంటుంది. పర్యావరణ హితం వీటిని కాల్చాల్సిన అవసరం ఉండదు (ఎఅస్త్రష్ట్ర-జూతీవంబతీవ ఎశీఎజూతీవంంఅశీఅ). కాబట్టి కాలుష్యం ఉండదు. అయితే గమనించవలసిన జాగ్రత్తలు ఏమిటంటే నిపుణులైన మేస్త్రీలు ఈ ఇటుకలతో ఇల్లు కట్టడం కొంచెం భిన్నంగా ఉంటుంది. కాబట్టి దీనిపై అవగాహన ఉన్న మేస్త్రీలనే ఎంచుకోవాలి. నాణ్యత పరీక్ష ఇటుకలు కొనేటప్పుడు అవి సరిగ్గా లాక్ అవుతున్నాయా లేదా వాటి గట్టిదనాన్ని (సౌతీవఅస్త్రష్ట్ర) సరిచూసుకోవాలి. మీరు ఒక అంతస్తు కంటే ఎక్కువ కట్టాలనుకుంటే తప్పనిసరిగా పిల్లర్లు బీమ్స్ (ఖీతీఋఎవస సౌతీబష్బతీవ) వేయడం సురక్షితం అంటున్నారు అనంతపురం జిల్లాకు చెందిన తాపీ మేస్త్రి నాగేష్. ఇంటర్ లాక్ ఇటుకలతో ఇల్లు కట్టాలనుకునే వారికి ఏదైనా సందేహం, నాణ్యత ప్రమాణాల గురించి తెలిసుకోవాలని అనిపిస్తే తన ఫోన్ నంబర్ 8008790261కి కాల్ చేసి తెలుసుకోవచ్చని సూచిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా మరింత చదవండి

## మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం...



డిజిటల్ ప్రపంచంలో మహిళలకు కొత్త అవకాశాలు ఎలా తెరుచుకుంటున్నాయో చూపించే మంచి ఉదాహరణ వుమెనియా కార్యక్రమం. ఇది మహిళలు తమ ప్రతిభను పెద్ద మార్కెట్‌లో చూపించుకునే మార్గాన్ని సులభం చేస్తోంది. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు వుమెనియా అనే ఇనిషియేటివ్ ద్వారా మహిళా ఎంట్రప్రెన్యూర్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఎస్‌హెచ్‌జీస్) తమ ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలుదారులకు నేరుగా అమ్మగలుగుతున్నారు. ఇది జిఈఎం ప్లాట్‌ఫామ్ ద్వారా జరుగుతుంది. ఇందులో హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్, జ్యూట్, కాయిర్, హోమ్ డెకోర్, ఆఫీస్ ఫర్నిషింగ్స్ వంటి విభాగాలు ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2.1 లక్షల మహిళ ఎంఎస్‌ఈలు జిఈఎంలో నమోదు అయ్యి, 13.7 లక్షల ఆర్డర్లు సాధించారు. ప్రభుత్వ ఈ మార్కెట్‌ప్లేస్ (జిఈఎం) అనేది ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్. ఇందులో సెంట్రల్, స్టేట్ మినిస్ట్రీలు, డిపార్ట్‌మెంట్లు, ఆర్గనైజేషన్స్, పబ్లిక్ సెక్టార్ యూనిట్స్, పంచాయతీలు, కోఆపరేటివ్స్ తమ అవసరాల కోసం వస్తువులు, సేవలు కొనుగోలు చేస్తాయి. 2016లో "మినిమమ్ గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్" అనే విజన్‌తో ఇది ప్రారంభమైంది. ఇది పేపర్‌లెస్, క్యాష్‌లెస్, కాంటాక్ట్‌లెస్ విధానంలో పనిచేస్తుంది. దేశమంతటా ఉన్న విక్రేతల నుంచి నేరుగా కొనుగోలు చేయడం సులభమైంది. భారతదేశంలో పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ ఒక పెద్ద మార్కెట్. జిఈఎం ద్వారా డిజిటల్ కొనుగోళ్లు పెరగడంతో పారదర్శకత పెరిగింది.

## రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్!



రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్! ఏప్రిల్ 28 నుండి ఈ రైళ్లు బంద్.. మీ టికెట్ క్యాన్సిల్ అయిందేమో చూసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రైలు ప్రయాణికులకు చేదువార్త! విజయవాడ డివిజన్ పరిధిలోని రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే భారీ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు పలు కీలక రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. మీరు ఈ తేదీల్లో ప్రయాణం ప్లాన్ చేసుకుంటున్నారా? అయితే ఏ రైళ్లు రద్దు అయ్యాయో, ఆ వివరాలేంటో ఇప్పుడే తెలుసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ -- దువ్వాడ సెక్షన్‌లో రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగనుంది. ప్రయాణికుల భద్రత, రైల్వే వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా ఈ పనులను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రద్దు చేసిన రైళ్లలో విజయవాడ నుండి సికింద్రాబాద్, గుంటూరు, భద్రాచలం వంటి ప్రధాన నగరాలకు వెళ్లే సర్వీసులు ఉన్నాయి.

## ఫ్లిప్‌కార్ట్ భారీ శుభవార్త.. కస్టమర్లకు రూ.10 లక్షల లోన్!




మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ యాప్ ఉందా? అయితే మీకు గుడ్ న్యూస్. మీరు ఏకంగా రూ. 10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలానో తెలుసుకోండి. మీరు లోన్ తీసుకోవాలని అనుకుంటున్నారా? అయితే గుడ్ న్యూస్. మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ ఉంటే చాలు.. ఏకంగా రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలా అని అనుకుంటున్నారా? అయితే ఈ వివరాలు తెలుసుకోవాల్సిందే. ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ కేవలం వస్తువుల విక్రయానికే, ఆన్‌లైన్ షాపింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఇప్పుడు తన వినియోగదారులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూడా సిద్ధమైంది. పలు ఫైనాన్స్ కంపెనీలతో కలిసి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలను (ప్రవతీంశీఅఖశ్రీ వాశ్రీఅం) అందిస్తోంది. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, యాప్ ద్వారానే ఈ రుణం పొందే వెసులుబాటు ఉండటం విశేషం. ఇక్కడ ఫ్లిప్‌కార్ట్ నేరుగా రుణాలు ఇవ్వదు. ఇది మీడియేటర్ మాత్రమే. ఫైనాన్స్ కంపెనీలు లేదా బ్యాంకులు రుణాలు ఇస్తాయి. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోని సమాచారంప ప్రకారం.. ఈ పర్సనల్ లోన్ కేవలం నిమిషాల వ్యవధిలోనే ఆమోదం పొందుతుంది. అర్హత కలిగిన వినియోగదారులకు గరిష్టంగా రూ. 10 లక్షల వరకు లోన్ ఇచ్చేలా ఎల్‌అండ్‌టీ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎటువంటి ఫిజికల్ డాక్యుమెంటేషన్ లేకుండా, పూర్తి డిజిటల్ ప్రక్రియ ద్వారా ఈ రుణాన్ని పొందవచ్చు. ఇది ముఖ్యంగా జీతం పొందే ఉద్యోగులకు , ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్ సేవలను వాడుతున్న వారికి మంచి అవకాశం. ఫ్లిప్‌కార్ట్ నుంచి పర్సనల్ లోన్ ఎలా పొందాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ముందుగా ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోకి వెళ్లాలి. అక్కడ కింద అకౌంట్ అనే ఆప్షన్ ఎంచుకోవాల్సి. ఆ తర్వాత మీకు ఫైనాన్స్ ఆప్షన్స్ కనిపిస్తాయి. ఇందులో ప్రిఅప్రూవ్డ్ సూపర్ క్యాష్ బ్యాలెన్స్ అనే ఆప్షన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేయాలి. ఇప్పుడు రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చనే ఆప్షన్ మీకు కనిపిస్తుంది. ఇందులో మీరు మూడు స్టెప్‌లు పూర్తి చేయాల్సి ఉంటుంది. మొదటగా మీ వివరాలను అందించాల్సి ఉంటుంది. పేరు, పాన్ కార్డు వంటి వివరాలు ఇవ్వాలి. తర్వాత మీ లోన్ అర్హత అనేది తెలుస్తుంది. మీకు ఎలిజిబిలిటీ ఉంటే.. ఎంత వరకు



లోన్ పొందొచ్చో మీకు కనిపిస్తుంది. లేదంటే లేదు. మీకు అర్హత వస్తే.. ఎంత మొత్తం లోన్ పొందాలని అనుకుంటున్నారో.. సెలెక్ట్ చేసుకోవాలి. తర్వాత ప్రొసీడ్ కొట్టాలి. ఇప్పుడు మీకు ఈఎంఐ ఆప్షన్లు కనిపిస్తాయి. మీకు నచ్చిన టెన్యూర్, ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవచ్చు. తర్వాత ఓకే చేయాలి. 5/7

**డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్**

ఇక చివరి స్టెప్. ఇక్కడ మీరు లోన్ ఈఎంఐ ఆటోమెటిక్‌గా కట్ అవ్వడానికి మీ బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు కట్ చేసుకునేందుకు ఫైనాన్స్ కంపెనీకి అనుమతి ఇవ్వాలి. డెబిట్ కార్డు అవసరం అవుతుంది. ఈ ప్రాసెస్ పూర్తి చేస్తే తర్వాత మీ అకౌంట్‌లోకి డబ్బులు జమ అవుతాయి. ఇలా మీరు సులభంగానే లోన్ పొందొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ రుణ రేట్ల విషయానికి వస్తే, ఫ్లిప్‌కార్ట్ లోన్లపై వడ్డీ సుమారు 9.99 శాతం నుండి ప్రారంభమవుతుంది. మీ క్రెడిట్ హిస్టరీ , ఆదాయాన్ని బట్టి ఈ రుణ రేటు 22 శాతం వరకు మారవచ్చు. లోన్ తిరిగి చెల్లించడానికి 7 నెలల వరకు గడువును (ంవఅబతీవ) ఎంచుకోవచ్చు. దీనివల్ల నెలకు కట్టే ఈఎంఐ భారం కూడా తక్కువగా ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు కూడా లోన్ మొత్తంలో 2 శాతం వరకు ఉండొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, ఇంటి మరమ్మతులు లేదా విద్యా అవసరాల కోసం అత్యవసరంగా డబ్బు కావాలనుకునే వారికి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల లోన్ ఒక మంచి ఎంపిక. అయితే లోన్ తీసుకునే ముందు వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజు , ఇతర షరతులను జాగ్రత్తగా చదవాలి. సకాలంలో ఈఎంఐలు చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ పెరిగి, భవిష్యత్తులో మరింత ఎక్కువ లోన్ పొందే అవకాశం ఉంటుంది.

## అంతుచిక్కని బంగారం ధరలు... రాత్రికి రాత్రే ఎందుకీ మార్పు?



బంగారం ధరల ట్రెండ్ అస్సలు అంతుచిక్కట్లేదు. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి. పెరిగితే భారీగా పెరుగుతున్నాయి. తగ్గితే అంతే భారీగా తగ్గుతున్నాయి. దీంతో బంగారం ధర ఎటువైపు పయనిస్తుందో పసిగట్టలేకపోతున్నారు. వచ్చేవారమే అక్షయతృ ఎవ్వరా మీరు ఇంత చిల్లరగా ఉన్నారు..! కార్లతో కొట్టుకున్న స్నేహితుల అచ్చం భారీ బడ్జెట్ యాక్షన్ సినిమా క్లైమాక్స్‌ను తలపించేలా జరిగిన ఓ భయంకరమైన ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. 40ఏళ్ల వనవాసం తర్వాత ఇంటికి మావోయిస్టు అగ్రనేత.. అన్న అంటూ జనం ఆత్మీయ స్వాగతం 40 సంవత్సర తర్వాత స్వగ్రామానికి చేరుకున్న మాజీ మావోయిస్టు దేవ్ జీ(తిపిరి తిరుపతి)కిఘన స్వాగతం పలికారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు. ఒకప్పుడు కలిసే ఉన్న ఈ జిల్లా ఇప్పుడు జగిత్యాల జిల్లాగా విభజించబడింది. ఈ జిల్లాలోని కోరుట్లలో భావోద్వేగ దృశ్యాలు చోటుచేసుకున్నాయి. ఎవరా వ్యక్తి నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం.. గ్యాంగ్ రేప్ చేసి చివరికి ఆ అమ్మాయిని ఏం చేశారో తెలుసా.. వరంగల్ రాయపర్తి గిరిజన తండాలో 21 ఏళ్ల యువతి సామూహిక అత్యాచారం అనంతరం అనుమానాస్పద మృతి, కుటుంబం ఆత్మహత్య కాదని ఆరోపణలు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం భారీగా తగ్గనున్న గ్యాస్ సిలిండర్ ధర.. మోదీ ప్లాన్ అదిరింది.. ఏకంగా రూ. రూ. 317 ధమాల్.. ఎల్పీజీ, పీఎన్‌జీలపై పన్నులను తొలగించాలని కోరుతూ వాణిజ్య, పారిశ్రామిక మండలి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది. పన్నును తొలగిస్తే గ్యాస్ ధరలు తగ్గి, సామాన్యులకు బిగ్ రిలీఫ్ ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. యుద్ధం ఆగింది.. సీజ్ ఫైర్ ముందు అసలేం జరిగింది ? బాబోయ్.. మాకొద్దు బంగారం అంటున్న మహిళలు.. రేటు పెరిగినందుకు కాదు.. అసలు కారణం ఇదే! ఎంత బంగారం ఉన్న మహిళలకు ఇంకా బంగారం కొనాలని ఉంటుంది.